

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

శుక్రవారం 25 ఏప్రిల్ 2025 పేజీలు 8


# ఔను నిజమే.

ఎన్టీఆర్ కాంప్లెక్స్ సెల్లార్ పార్కింగ్‌లో అనధికార వ్యాపారాలున్నట్లు ఒప్పుకున్న వీఎంసీ ఎస్టేట్ విభాగం అధికారులు

- నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకున్న వైనం
- అధికారుల నోటీసులు భేఖాతరు
- మళ్ళీ యధేచ్ఛగా సెల్లార్ పార్కింగ్‌లో అనధికారంగా సెల్ ఫోన్ల రిపేర్ల వ్యాపారం

(విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్)











వివరాలు 2లో

కృష్ణాజిల్లా అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలవటంలో...

## ప్రతి ఒక్కరి పాత్ర ఉంది

మంత్రులు వాసంశెట్టి సుభాష్, కొల్లు రవీంద్ర

7



## చిక్కు చిక్కుమంటూ..

### నాటు పడవలలో ప్రయాణం

- నెలవారి మాముళ్లతో చూసిచూడనట్లుగా అధికారుల వ్యవహారం
- భద్రత ప్రమాణాలను గాలికి వదిలేసిన పడవ యాజమాన్యాలు
- ప్రమాదం జరగకముందే చర్యలు చేపట్టాలని కోరుతున్న స్థానికులు

వివరాలు 2లో



దేశాభివృద్ధి చూసి ఓర్వలేక పాకిస్తాన్

## ఈ దాడిని ప్రోత్సహించింది

ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)

మిల్క్‌ప్రాజెక్ట్‌లో ఉగ్రవాదుల దాడికి నిరసనగా మానవహారం

వివరాలు 2లో...

టూరిజం ప్యాకేజీలపై పర్యాటకులకు

## అవగాహన కల్పించాలి

- కరపత్రాలను ఆకర్షణీయంగా రూపొందించండి
- గైడ్ల నియామకం, శిక్షణపై ప్రత్యేక దృష్టిపెట్టండి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

## టూరిజం ప్యాకేజీలపై పర్యాటకులకు అవగాహన కల్పించాలి



కరపత్రాలను ఆకర్షణీయంగా రూపొందించండి

గైడ్ల నియామకం, శిక్షణపై ప్రత్యేక దృష్టిపెట్టండి

జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్ :** ఎన్‌టీఆర్ జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దే క్రమంలో పర్యాటకులకు మధురానుభూతి మిగిల్చేలా రూపొందించిన ప్రత్యేక ప్యాకేజీలపై పర్యాటకులకు అవగాహన కల్పించాలని, ఇందుకు సంబంధించి కరపత్రాలను ఆకర్షణీయంగా రూపొందించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ.. టూరిజం ప్యాకేజీపై పర్యాటక, ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీటీడీసీ) అధికారులతో పాటు వివిద భాగస్వామ్య పక్షాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు రోజులు, మూడు రోజులు, నాలుగు రోజుల పర్యాటక ప్యాకేజీల వివరాలతో రూపొందించిన కరపత్రాలను పరిశీలించారు. ప్యాకేజీల కింద సందర్శనకు వీలయ్యే ప్రాంతాలు, ప్యాకేజీల ధరలు, పర్యాటకులకు కల్పించే వివిధ సౌకర్యాలు తదితర వివరాలతో రూపొందించిన కరపత్రాల్లో చేయాల్సిన మార్పులు, చేర్పులపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హోటళ్లు, ట్రావెల్ తదితర విభాగాల అసోసియేషన్లతో పాటు వివిధ భాగస్వామ్య పక్షాలతో పలు దఫాల్లో సమావేశాలు నిర్వహించి రూపొందించిన పర్యాటక ప్యాకేజీలపై విస్తృత స్థాయిలో ప్రచారం కల్పించాల్సిన అవసరముందన్నారు. ఇందుకు అవసరమైన ప్రచార సామగ్రిని సిద్ధం చేయాలన్నారు. చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక పర్యాటక ప్రదేశాల విశిష్టతను పర్యాటకులకు వివరించేందుకు వీలుగా గైడ్లను గుర్తించాలని, త్వరితగతిన వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప, ఏపీటీడీసీ-సీఆర్‌వో సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

# ఔను నిజమే..









ఎన్టీఆర్ కాంప్లెక్స్ సెల్లార్ పార్కింగ్‌లో అనధికార వ్యాపారాలున్నట్లు ఒప్పుకున్న వీఎంసీ ఎస్టేట్ విభాగం అధికారులు

నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకున్న వైనం

అధికారుల నోటీసులు భేఖాతరు

మళ్ళీ యధేచ్ఛగా సెల్లార్ పార్కింగ్‌లో అనధికారంగా సెల్ ఫోన్ల రిపేర్ల వ్యాపారం

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** బీసెంట్ రోడ్డు సమీపంలోని ఎన్టీఆర్ కాంప్లెక్స్ సెల్లార్ పార్కింగ్‌లో అనధికారికంగా బల్లలు ఏర్పాటు చేసి సెల్ ఫోన్ రిపేర్ల పేరుతో అడ్డగోలుగా దోచేస్తున్న వైనంపై 'నేటి దినపత్రిక సూర్య'లో కథనం ప్రచురితమైంది. దీంతో కదిలిన అధికార యంత్రాంగం తనిఖీలు చేపట్టి ఎన్టీఆర్ కాంప్లెక్స్‌లో అనధికారికంగా నిబంధనలకు విరుద్ధంగా పార్కింగ్‌లో బల్లలు ఏర్పాటు చేసి వినియోగదారుల నుంచి అత్యధిక డబ్బులు వసూలు చేయడం పార్కింగ్ నిర్వాహకుడికి ప్రతిరోజు 2500 రూపాయలు పైగా నగదు చెల్లిస్తున్నారని తేలడంతో వీఎంసీ ఎస్టేట్ అధికారులు సదరు పార్కింగ్ నిర్వాహకుడికి నోటీసులు జారీ చేశారు. అయితే లీజు నియమాలను ఉల్లంఘించడంతో చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటన జారీ చేశారు. అయితే ఇంతవరకు బానే ఉన్న అధికారులు నోటీసులు జారీ చేసినా ఎన్టీఆర్ కాంప్లెక్స్ సెల్లార్ పార్కింగ్‌లో పరిస్థితి ఏమాత్రం మారలేదు. అధికారుల నోటీసులను పక్కన పెట్టి మరీ యధేచ్ఛగా వ్యాపారం నిర్వహిస్తున్నారు. అయితే అధికారుల అదేశాలను పార్కింగ్ నిర్వాహకుడు భేఖాతరు చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సాధారణంగా ఎన్టీఆర్ కాంప్లెక్స్‌లో మొత్తం సెల్ ఫోన్ రిపేర్లు చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు.

కానీ సెల్లార్ వద్దే కొంతమంది పైన కాంప్లెక్స్‌లోకి వెళ్ళకుండా సెల్లార్ లోపలకు పంపిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే సెల్లార్‌లో ఇప్పటికే మొత్తం 4 అనధికార బల్లలు ఏర్పాటు చేసి వ్యాపారాలు నిర్వహిస్తుండడం ఒకఎత్తైతే ఏకంగా సెల్లార్ పార్కింగ్‌లో బ్యానర్లు పెట్టి మరీ వ్యాపారాలు నిర్వహిస్తున్నా అధికారులకు కనిపించకపోవడం కొసమెరుపు. చూడాలి ఇప్పటికైనా ఎన్టీఆర్ కాంప్లెక్స్‌లో అనధికార బల్లల ఏర్పాటుపై అధికారులు మరోసారి తూతూమంత్రంగా తనిఖీలు చేసి నోటీసులు జారీ చేతులు దులుపుకుంటారా లేక ఏ విధమైన చర్యలు తీసుకుంటారోనని వేచి చూడాల్సిందే..

## దేశాభివృద్ధి చూసి ఓర్వలేక పాకిస్తాన్ ఈ దాడిని ప్రోత్సహించింది

ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)

మిల్క్ ప్రాజెక్ట్‌లో ఉగ్రవాదుల దాడికి నిరసనగా మానవహారం

**విజయవాడ మేజర్ న్యూస్ :** దేశ ప్రజలందరూ ఐక్యంగా వుండటం, దేశాభివృద్ధి చూసి ఓర్వలేక ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పక్కదేశమైన పాకిస్తాన్ సహకారంతో పహల్గాంలో ఉగ్రవాదులు టూరిస్టులపై దాడికి పాల్పడ్డారని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. కృష్ణాజిల్లా మిల్క్ యూనియన్ (విజయ) చైర్మన్ చలసాని ఆంజనేయులు ఆధ్వర్యంలో గురువారం మిల్క్ ఫ్యాక్టరీలో పహల్గాంలో ఉగ్రవాదులు టూరిస్టులపై జరిపిన దాడిని ఖండిస్తూ, మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ మానవహారం నిర్వహించారు. ఈ మానవహారం కార్యక్రమంలో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) పాల్గొని ఉగ్రవాదుల దాడిని ఖండించారు. ఉగ్రవాదం నశించాలి,దోషులను శిక్షించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్ ఆధ్వర్యంలోనే ఈ దాడి జరిగిందని భారతదేశం గట్టిగా విశ్వసిస్తుందన్నారు. ఈ ఉగ్రదాడిలో అమాయకులు చనిపోవడం దేశ ప్రజలందర్నీ కలిచివేసిందన్నారు. కులమతాలకు అతీతంగా దేశ ప్రజలందరితో పాటు కాశ్మీర్ ప్రాంత ప్రజలు కూడా శాంతినే కోరుకుంటూ ఈ దాడిని ఖండించారని తెలిపారు. ఇలాంటి దాడుల చేసి దేశ ప్రజల ఐక్యతను విఛ్చనం చేయలేరని తెలిపారు. సైనిక దుస్తుల్లో వచ్చి ఇలాంటి దాడులకి పాల్పడిన దోషులను త్వరలోనే పట్టుకుని కేంద్రం ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందన్నారు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే చర్యలు చేపట్టిందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా కేంద్ర ప్రభుత్వం భద్రత పరంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందన్నారు. ఉగ్రవాదుల దాడుల మృతి చెందిన మృతుల కుటుంబాలకు దేశ ప్రజలందరూ అండగా వుంటారని తెలిపారు. ఈ ఉగ్రవాదుల దాడిలో గాయపడిన వారికి సానుభూతి తెలుపుతూ, మృతి చెందిన వారికి సంతాపం తెలియపర్చారు. మృతి చెందిన వారిపవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు. అనంతరం కృష్ణాజిల్లా మిల్క్ యూనియన్ (విజయ) చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ కాశ్మీర్ ప్రాంతంలో ప్రశాంత వాతావరణానికి విఘాతం కలిగించేలా దాడికి తెగబడిన ఉగ్రవాదుల పట్ల కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఉపేక్షించబోదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్న), రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధానకార్యదర్శి ఫతావుల్లాహ్, రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు ఆషా, ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు సొలంకి రాజు, పశ్చిమనియోజకవర్గ తెలుగు



మహిళా అధ్యక్షురాలు సుఖాసి సరిత, పశ్చిమ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు ఆర్.మాధవ, పశ్చిమ నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షుడు నమ్మిభాను ప్రకాష్, రాష్ట్ర బిసి సెల్ నాయకులు గుర్రం కొండ, క్లస్టర్ ఇన్చార్జలు యేదుపాటిరామయ్య, సుఖాసి కిరణ్, భవానీ ప్రసాద్, సుబ్బారెడ్డి,లోకేష్, డివిజన్ అధ్యక్షులు నాగోతిరామారావు,గంగాధర్ రెడ్డి, బుదాలి నందకుమారి, పీతాని పద్మ,చిన్న సుబ్బయ్య, ఈశ్వర్, రేగళ్ల లక్ష్మణరావు, ముదిరాజు శివాజీ, కునికికొండయ్య,సలీమ్, టీడీపీ నాయకులు శివశర్మ, తిరుమలేషు,గంగవరపు మురళీ, ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర్ బాబుతో పాటు మిల్క్ ఫ్యాక్టరీ బోర్డ్ మెంబర్స్, ఎంప్లాయిస్ పాల్గొన్నారు.

## బిక్కు బిక్కుమంటూ నాటు పడవలలో ప్రయాణం





నెలవారి మాముళ్లతో చూసిచూడనట్లుగా అధికారుల వ్యవహారం

భద్రత ప్రమాణాలను గాలికి వదిలేసిన పడవ యాజమాన్యాలు

ప్రమాదం జరగకముందే చర్యలు చేపట్టాలని కోరుతున్న స్థానికులు

**చందర్లపాడు ఏప్రిల్ 24 మేజర్ న్యూస్ :** నందిగామ డివిజన్ పరిధిలో సుమారు 6 పడవ రేవులు కలవు. ఈ రేవుల్లో ఏ ఒక్క పడవ కూడా ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడపటం లేదని వాదన బాగా వినిపిస్తుంది. అయినప్పటికీ పోలీస్ రెవెన్యూ పంచాయతీరాజ్ శాఖల అధికారులు నెలవారి మామూలు తీసుకొని చూచి చూడనట్లు వినివిననట్లు తెలిసితెలియనట్లు వ్యవహరించడం పట్ల ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. నందిగామ డివిజన్ పరిధిలో రెవిన్యూ డివిజనల్ అధికారి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అధికారి పర్యవేక్షణ లేకపోవడం వలన యదేచ్ఛగా పడవ యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా అక్రమార్జనకు పాల్పడుతున్నారని ఆరోపణలు బాగా వినిపిస్తున్నాయి. నందిగామ డివిజన్ పరిధిలో ముక్త్యాల, వేదాద్రి, గుడిమెట్ల,కాసరబాద చెవిటికల్లు ఉస్తేపల్లి తదితర గ్రామాల నుండి నాటు పడవల ద్వారా గుంటూరు జిల్లాలోకి ప్రయాణికులను చేరవేస్తూ కనీసం భద్రత నియమాలను కూడా పాటించడం లేదని దీనికి అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలనే జరుగుతుందని ఈ ప్రాంత ప్రజల ఆవేదన.

ప్రమాదాలు జరిగిన తర్వాత హడావుడి చేసే ప్రభుత్వాలు అధికారులు ప్రమాదాలు జరగకముందే ముందస్తు చర్యలు చేపడితే బాగుంటుందని ప్రయాణికులు అంటున్నారు. పడవలకు రిజిస్ట్రేషన్, ఫిట్నెస్,ఇన్సూరెన్స్, భద్రత ప్రమాణాలు లేకపోయినప్పటికీ స్థానిక అధికారులకు నెలవారి మామూలు ఇస్తే సరిపోతుంది అని పడవ యజమానులు వాటిపై దృష్టి పెట్టట్లేదని వాదన బాగా ఉంది. ముఖ్యంగా చందర్లపాడు మండలం గుడిమెట్ల గ్రామ పరిధిలో నడుస్తున్న పడవకు కనీస అనుమతులు లేకుండా అలాగే బల్లకట్టు కూడా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రాత్రి సమయాలలో నడవడం జరుగుతుంది ఇది పూర్తిగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధం. గతంలో ప్రమాదాలు జరిగి ఎందరో ప్రాణాలు నీటిలో కలిసిపోయాయి. కనీసం ఇన్సూరెన్స్ ఉంటే ప్రమాదాలు దొరికితే వారి కుటుంబాలకు కొంత భరోసా ఉంటుంది. వీరు మండల స్థాయి అధికార పార్టీ నాయకుడు పేరును బాగా వాడుకోవడం జరుగుతుందని దీనివలన ఆయనకు ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అధికార పార్టీ వారే చర్చించుకుంటు న్నారు. అలాగే అధికార పార్టీ వారికి ప్రభుత్వం నిబంధనలు అవసరం లేదా.......? వారు నిబంధనలు పాటించరా......? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ విధంగా అధికార పార్టీని అడ్డం పెట్టుకొని అక్రమార్జునే ధ్యేయంగా అడ్డగోలుగా ప్రభుత్వ నిబంధనలు పాటించని వారి వలన ప్రభుత్వానికి పార్టీకి చెడ్డ పేరు వస్తుందని కనుక అలాంటి వారిపై విచారణ జరిపించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి అంకిత భావంతో కృషి చేస్తా



## ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు

## ఎమ్మెల్సీ గాదెను కలిసిన జిల్లా పీఆర్టీయూ యూనిట్

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి అంకితభావంతో కృషి చేస్తానని, ఉత్తరాంధ్ర జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు అన్నారు. గురువారం విజయవాడ నుండి నుండి భీమవరం వెళుతున్న గాదెను, స్థానిక మూడు స్తంభాల సెంటర్ వద్ద కృష్ణాజిల్లా పి ఆర్ టి యు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పిఆర్టియు అధ్యక్షులు పెద్దిబోయిన శ్రీనివాసరావు తన యూనిట్‌తో కలిసి ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు కి వినతి పత్రం సమర్పించారు. మోడల్ ప్రైమరీ స్కూల్స్‌కి అదనంగా మరో ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ పోస్టు కేటాయించాలని, ఎస్‌జిటిలకు ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ ప్రమోషన్స్ ఇవ్వాలి కానీ ప్రైమరీ స్కూల్స్‌కి స్కూల్ అసిస్టెంట్లను నియమించడం విరమించుకోవాలని, మోడల్ ప్రైమరీ స్కూల్ విద్యార్థుల సంఖ్య 60 నుండి 40 కి తగ్గించాలని, హై స్కూల్లో ఉన్న ప్రాథమిక తరగతులకు, ఒకటి నుండి పది మంది పిల్లలు ఉన్న చోట ఇద్దరు ఎస్జీటీలను, 11 నుండి 30 వరకు విద్యార్థులు ఉన్న ముగ్గురు ఎస్ జి టి లను, బేసిక్ ప్రైమరీ పాఠశాలలో 21 మంది పిల్లలు ఉంటేనే రెండు ఎస్జీటీ పోస్టులు కేటాయించాలని, ఫౌండేషన్ పాఠశాలలో ఒకటి నుండి 30 మంది విద్యార్థులు దాటితే రెండవ పోస్టు కేటాయించాలని, ఏ పాఠశాల అయినా ఒకే నిష్పత్తిలో ఉపాధ్యాయులను నియమించాలని, యూపీ పాఠశాలల్లో ఎస్జీటీలను కాకుండా స్కూల్ అసిస్టెంట్లను నియమించాలని, తదితర సమస్యలను పేర్కొంటూ వినతిపత్రం సమర్పించారు. తాను తప్పక ఉపాధ్యాయుల పక్షాన నిలబడి, వారి సమస్యల పరిష్కారానికి అంకిత భావంతో కృషి చేస్తానని, ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని, గాదె శ్రీనివాసులు నాయుడు హామీ ఇచ్చారు. అలాగే డీఎస్సీ పోస్టులు కూడా పారదర్శకంగా నియమించే లాగా ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేస్తానన్నారు. రాష్ట్రంలో ఏ పాఠశాలలోనూ, విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఏ విధమైన ఇబ్బంది కలగకుండా సమ న్యాయం చేస్తామన్నారు. అనంతరం గాదె శ్రీనివాసులు నాయుడును కృష్ణా జిల్లా పిఆర్టియు శాఖ ఉచిత రీతిన సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడితోపాటు, పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు మిట్టా కృష్ణయ్య, మొయినుద్దీన్ భాష, ఈశ్వరరావు, వెంకట్రాజు, జె.రాజు, కిరణ్, విష్ణువర్ధన్, బాలాజీ, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ దినోత్సవం నిర్వహణ



**పమిడిముక్కల 24 మేజర్ న్యూస్:** పమిడిముక్కల మండల పరిషత్ కార్యాలయంలో గురువారం అంతర్జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొడ మంచిలి మహేష్, ఎంపీటీసీ సభ్యులు గుర్విందపల్లి వంశీ, మండల పరిషత్ కార్యాలయ ఏవో గోలి రామకృష్ణ, పంచాయతీరాజ్ ఎఇ పృధ్వీరాజ్, ఏపిఎం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని మహాత్మా గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.

## నాగేశ్వరరావు నేత్రాలు దానం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోళ్ళ నాగేశ్వరావు బుధవారం మధ్యాహ్నం గుండెపోటుతో మరణించారు. సుదర్శన్ మానవతా సేవా సంస్థ అభ్యర్థన మేరకు కుమారుడు అశ్విని కుమార్, కుమార్తె రాధికలు తండ్రి మృతి తో మరో ఇరువురికి కంటిచూపు ఇవ్వాలి అనే ఉద్దేశంతో అంగీకరించారు. మేనమామ కడవకొల్లు నరసింహారావు సూచనలతో మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు సహకారంతో సంస్థ ప్రతినిధి తలశిల రఘు శేఖర్ సమాచారం ఇవ్వగా విజయవాడ ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి నుండి మహేష్ వచ్చి నేత్రాలను సేకరించారు. సుదర్సి మానవతా సేవా సంస్థ ద్వారా ఇది 232వ నేత్రదానం అని రఘు శేఖర్ చెప్పారు.

## గోళ్ళ నాగేశ్వరరావు పార్ధివ దేహానికి ఘన నివాళులు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గోళ్ళ నాగేశ్వరరావు పార్థివ దేహానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి పేర్ని నాని ఘన నివాళులు అర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. బుధవారం మధ్యాహ్నం గోళ్ళ నాగేశ్వరరావు గుండెపోటుతో మరణించారు. గురువారం ఉదయం అంతిమ యాత్ర నిర్వహించగా, పేర్నినానితో పాటు వైయస్సార్ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు కైలే అనిల్, సింహాద్రి రమేష్ బాబు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కడవకొల్లు నరసింహ రావు లు రెండవ వార్డ్‌లోని గోళ్ళ నాగేశ్వరావు ఇంటి వద్ద పార్దివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నాగేశ్వరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరము నిర్వహించిన అంతిమయాత్రలో పాడే మోసి కొత్తపేట వద్దనున్న కృష్ణా నదికి తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

## నాటు సారాయి వలన కలిగే అనర్థాలపై అవగాహన సదస్సు



**గన్నవరం, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్ :** గురువారం ప్రోహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ గన్నవరం పరిధిలోని బాపులపాడు మండలంలో గల కొయ్యూరు గ్రామంలో నవోదయం 2.0లో భాగంగా విజయవాడ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ యు.సుబ్బారావు ఆధ్వర్యంలో నాటు సారాయి నిర్మూలన నాటు సారాయి వలన కలిగే అనర్ధాలు పై అవగాహన సదస్సు నిర్వహించి, నాటు సారాయి సేవించడం, తయారు చేయడం, అమ్మటం, చట్ట ప్రకారం నేరమని వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కొల్లి వీరవెంకట సత్యనారాయణ, గ్రామ పెద్ద కొల్లి లక్ష్మి నారాయణ, గ్రామ పెద్దలు, కొయ్యూరు గ్రామ విఆర్ఓ, పంచాయతీ కార్యదర్శి, ఆరోగ్య శాఖ సిబ్బంది, గన్నవరం ఎక్సైజ్ సిఐ డి.సురేఖ, ఎస్సై సిహెచ్.అల్లూరయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## సంయుక్త పరిశోధనల కోసం

## నావికాదళంతో కెయూ ఒప్పందం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** భారత నావికాదళం తో కృష్ణా విశ్వవిద్యాలయం పరస్పర అంగీకార ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు గురువారం న్యూ ఢిల్లీలోని నావికాదళ కేంద్రంలో నావెల్ ఆర్కిటెక్చర్ డైరెక్టరేట్ డైరెక్టర్ అభిలాష్ కుమారన్, కృష్ణా విశ్వవిద్యాలయం రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు ఎంఓయూ పై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం భారత నావికాదళం, కృష్ణా విశ్వవిద్యాలయం సంయుక్తంగా పరిశోధనలు నిర్వహిస్తాయి. అలాగే నావికాదళ అధికారులు, వారి కుటుంబ సభ్యులు కృష్ణా విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసించే అవకాశం కల్పిస్తారు. ఈ కార్యక్రమంలో సీడీఆర్ తరుణ్ చందర్ కమల్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులను సన్మానించిన మార్కెట్ యార్డ్ చైర్మెన్ కుంచె నాని



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గురువారం ఆర్ అండ్ బి అతిథి గృహంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, కృష్ణాజిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్‌ని మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె దుర్గ ప్రసాద్ (నాని ) శాలువా, పూలమాలతో సత్కరించారు.




## కె13 5జీని విడుదల చేసిన ఒప్పో

**విజయవాడ మేజర్ న్యూస్ :** కె13 5జీని ఒప్పో ఇండియా విడుదల చేసింది. ఇది విద్యుత్ సామర్థ్యం, ప్రీమియం వినియోగదారు అనుభవంతో ఓవర్ పవర్డ్ పనితీరు అనుభవాన్ని అందించేలా తయారు చేశారు. స్నాప్‌డ్రాగన్ 6 జెన్ 4 మొబైల్ ప్లాట్‌ఫామ్‌తో నడిచే ఈ పరికరం 80 డబ్ల్యూ సుపర్వోక్ ఫాస్ట్ ఛార్జర్‌తో కూడిన 7000 ఎంఏహెచ్ గ్రాఫైట్ బ్యాటరీ, సెగ్మెంట్ లీడింగ్ వేసే కూలింగ్, అమోలెడ్ డిస్‌ప్లే, ఇంటెలిజెంట్ నెట్‌వర్క్ ఆప్టిమైజేషన్‌ను కలిగి ఉంది. మృదువైన మల్టీ టాస్కింగ్, ఇమ్మర్సివ్ గేమింగ్, దీర్ఘకాలిక బ్యాటరీ లైఫ్‌తో పాటు నమ్మకమైన కనెక్టివిటీని అందిస్తుంది. ఒప్పో కె13 5జీ తన విభాగంలో పనితీరును పునర్నిర్వచించేందుకు అధునాతన ఇంజనీరింగ్, శుద్ధి చేసిన డిజైన్‌తో కలిపి అర్థవంతమైన ఆవిష్కరణకు ఒప్పో నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

### 34 మందికి రూ.20,86,077ల సహాయం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన 34 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.20,86,077ల చెక్కులను శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అందచేశారు. గురువారం స్థానిక కార్యాలయంలో జరిగిన పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు 259 మందికి రూ.కోటి 89 లక్షల 35 వేల 302లు సీఎంఆర్ఎఫ్ సహాయం అందచేసినట్లు వివరించారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా లబ్ధిదారులకు విరివిగా సహాయం అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి లబ్ధిదారుల తరపున ధన్యవాదములు తెలిపారు.

## పేరు మార్పు

చలపాక లక్ష్మీ భవానీ W/O పట్నాల శ్రీనివాసరావు,5/158, కుమ్మరిచెరువు రోడ్,పెదవీధి, గుడివాడ. మచిలీపట్నం మండలం, కృష్ణాజిల్లా. చలపాక లక్ష్మీ భవానీ అనే నాకు పట్నాల శ్రీనివాసరావుతో వివాహం తర్వాత నాపేరు పట్నాల శ్రీలక్ష్మీగా మారింది. నా ఆధార్ కార్డులో పట్నాల శ్రీలక్ష్మీగా కూడా నమోదయ్యింది. చలపాల లక్ష్మీ భవానీ అయినా పట్నాల శ్రీలక్ష్మీ అయినా నేనే అని తెలియజేస్తున్నాను. ఇకపై నన్ను పట్నాల శ్రీలక్ష్మీ అని పిలవాలని తెలియజేస్తున్నాను.

ఇట్లు.,

చలపాక లక్ష్మీ భవానీ W/O పట్నాల శ్రీనివాసరావు,5/158, కుమ్మరిచెరువు రోడ్,పెదవీధి, గుడివాడ. కృష్ణాజిల్లా.

PAPPACHAN muthoot EXIM

muthoot Blue is Belief

### వాక్-ఇన్ ఇంటర్వ్యూ

**ముత్తూట్ పప్పచన్** గ్రూప్‌కు చెందిన ముత్తూట్ ఎక్సిమ్, విలువైన లోహాల విభాగం, విలువైన లోహాల రంగంలో తక్కువ ఉత్పత్తులు మరియు సేవలను అందిస్తుంది. కస్టమర్లు అత్యుత్తమ ప్రమాణాలున్న నాణ్యమైన ఉత్పత్తులను ధరకు పొందగలరు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ సంస్థ తమ బలమైన బంధంలో చేరేందుకు వినూత్న అనుభవజ్ఞులైన నిపుణులను వెంటనే నియమించుకోవాలని ఆశిస్తోంది.

### బ్రాంచ్ మేనేజర్ (ముత్తూట్ గోల్డ్ పాయింట్)

స్థానం: రాజమండ్రి
**అనుభవం:** పాత బంగారం కొనుగోలు, కస్టమర్ సర్వీస్ ఆపరేషన్స్ మరియు ATL & BTL రెండింటిలో మార్కెటింగ్ కార్యకలాపాలను నిర్వహించడంలో 4-7 సంవత్సరాల అనుభవం ఉండాలి.
జీతం: పరిశ్రమలో ఉత్తమమైనది
బంగారం కొనుగోలు మరియు బ్రాంచ్ కార్యకలాపాలలో నిరూపితమైన అనుభవం ఉన్న డైనమిక్ ప్రొఫెషనల్ కోసం చూస్తున్నాము. బలమైన నాయకత్వం, కస్టమర్ సేవ మరియు మార్కెటింగ్ నైపుణ్యాలు చాలా అవసరం.

వాక్-ఇన్ ఇంటర్వ్యూలు **28 మరియు 29 ఏప్రిల్ 2025 న ఉదయం 11:00 గంటల** నెం.6-6-10, జి.ఎస్.రావు కాంప్లెక్స్, గ్రౌండ్ ఫ్లోర్, టి.నగర్, నుంచి ముత్తూట్ గోల్డ్ పాయింట్, డోర్ కోటిపల్లి బస్‌స్టాండ్ దగ్గర, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్-533 101 వద్ద నిర్వహించబోతున్నారు.

**సంప్రదించండి: +91 9072431318**

**ఆసక్తి గల అభ్యర్థులు తమ నవీకరించబడిన బయోడేటాను పంపండి:**
recruimentmuthootexim.com లో పంపవచ్చు.
www.muthoot.com | www.muthootexim.com

muthoot EXIM




## విధులు బహిష్కరించిన న్యాయవాదులు

**జగ్గయ్యపేట ఏప్రిల్ 24 మేజర్ న్యూస్ :** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద ఉగ్రవాదుల క్రూర అమానుష దాడిని ఖండిస్తూ జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదుల్ని ఉక్కుపాదంతో అణిచివేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దాసరి నాగేశ్వరరావు, పసుపులేటి సత్య శ్రీనివాసరావు, శ్యామల నరసింహ రెడ్డి, గోనేల వెంకటేశ్వర్లు, వంగల నరసింహ రావు, రావూరి ప్రసాద్, ఎం.ఆంజనేయులు, కె.ప్రతాప రెడ్డి, చిన్న గాంధీ,ఓర్సుగురువులురాజు. అంకమ రాజు, దాసరి కృష్ణ, ఉమామహేశ్వరరావు, మహంతి తదితరులు పాల్గొన్నారు.

## పహల్గాం ఉగ్రదాడిని నిరసిస్తూ క్యాండిల్ ర్యాలీ




**పామర్రు ఏప్రిల్ 24 మేజర్ న్యూస్ :** జమ్మూ కాశ్మీర్లోని పహల్గాంలో జరిగిన ఉగ్ర దాడులలో మరణించిన పర్యాటకులకు నివాళులర్పిస్తూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో గురువారం రాత్రి నియోజకవర్గ కేంద్రమైన పామర్రులో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం భారీగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ పర్యాటకులపై కిరాతకంగా దాడి నిర్వహించిన ముష్కరులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వేసవిలో సేదతీరేందుకు అక్కడికి వెళ్లిన పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరపడాన్ని ఉగ్రవాద చర్యగా ఆయన అభివర్ణించారు. అటువంటి ఉగ్రవాదులపై కఠిన కఠిన చర్యలు చేపట్టడం ద్వారా భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆయన కోరారు. అలాగే దాడిలో మృతి చెందిన కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిధిలోని పామర్రు, పమిడిముక్కల, తోట్లవల్లూరు, మొవ్వ, పెదపారుపూడి మండలాల పార్టీ అధ్యక్షులు, రాపర్ల ఎంపిటిసి సభ్యుడు కూనపరెడ్డి సుబ్బారావు, నియోజకవర్గంలోని నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉగ్రవాద అంతానికి భారత్ కృతనిశ్చయంతో ఉంది



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** పాక్ ప్రేరేపిత ఉగ్రవాద అంతానికి భారత ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు అన్నారు. జనసేన పార్టీ పిలుపు మేరకు గురువారం రాత్రి అవనిగడ్డలో పెహల్గామ్ ఉగ్రచర్య మృతులకు జనసేన కన్నీటి నివాళి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, పార్టీ సీనియర్ నాయకులు చెన్నగిరి సత్యనారాయణ, అన్నపరెడ్డి వెంకటస్వామి, బీజేపీ మండల అధ్యక్షుడు శోభిల ఏడుకొండలు, జనసేన పార్టీ టౌన్ అధ్యక్షులు రాజనాల వీరబాబు, ఎంపీటీసీ బొప్పన భాను, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, నాయకులు మత్తి సుబ్రహ్మణ్యం, కమ్మిలి సాయి భార్గవ్, కోసూరు అవినాష్ పాల్గొన్నారు.

## నేడు హుండీ లెక్కింపు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఈనెల 25వ తేదీ శుక్రవారం అవనిగడ్డలో కొలువై ఉన్న గ్రామ దేవత శ్రీ లంకమ్మ తల్లి ఆలయంలోని హుండీల లెక్కింపు ఈనెల 25న జరుగుతుందని ఆలయ కారనిర్వహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో లెక్కింపు జరుగుతుందని,26వ తేదీ ఉదయం 10 గంటలకు అమ్మవారి ఆలయ ఆవరణలో గల కార్యాలయం వద్ద భక్తులు అమ్మవారికి సమర్పించిన ఘటం బిందెలు చీరలు బియ్యం బహిరంగ వేలంపాట నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మరిన్ని వివరాలకు కార్యాలయం పనిచేయు సమయాలలో అడిగి తెలుసుకోవాలన్నారు.

# పహల్గామ్ దాడులపై దేశం రక్త కన్నీరు పెడుతుంది




**దాడుల్లో మరణించిన వారికి సంఘీభావంగా కొవ్వొత్తుల ప్రదర్శన**

**జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ**

**విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ :** దేశ భద్రత ప్రతి పౌరుడుపై ఉందని, పహల్గామ్‌లో దయాదులు చేసిన దాడులపై భారత దేశంలోని ప్రతి ఒక్కరు రక్త కన్నీరు పెడుతున్నారని జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం కాశ్మీర్ పహల్గామ్‌లో ఉగ్రవాదులు జరిపిన దాడులలో మరణించిన వారికి సంతాపం తెలియజేస్తూ పడమట ఎన్టీఆర్ సర్కిల్ వద్ద తూర్పు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాపరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ, టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతికుమార్, జనసేన నాయకులు అమ్మిశెట్టి వాసు హాజరయ్యారు. కాగడాలు, కొవ్వొత్తులు, ప్లకార్డులు ప్రదర్శిస్తూ బాధిత కుటుంబాలకు వారి సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ మందుస్తు ప్రణాళిక ప్రకారం పహల్గామ్‌లో పాకిస్తాన్ తీవ్రవాదులు దాడులు జరిపారు అన్నారు. పాకిస్తాన్ వారు చేస్తున్న తప్పులకు ఇప్పటికే ఎంతగానో నష్టపోయారని వారి పాపాలను ప్రకృతి లెక్కగడుతుందన్నారు. మతసామరస్యాన్ని కాపాడుతుందన్నారు. శాంతి సహనం అనేది భారతదేశ మట్టిలోనే ఉందన్నారు. పరమత సహనంతో దేశాన్ని కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. భారతదేశ సంప్రదాయాలను ప్రపంచంలోని ఆచరిస్తున్నాయంటే అది భారతదేశం గొప్పతనం అన్నారు. టీడీపీ నాయకుల గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ భారతదేశం ప్రగతిని అడ్డుకునేందుకు ఇలాంటి దుర్మార్గపు దాడులకు పాల్పడటం దారుణమన్నారు. దేశం యొక్క సమగ్రతను అడ్డుకోవాలని చూస్తే ప్రభుత్వాలతో పాటుగా, భారతీయులు దీటుగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రపంచ దేశాలన్నీ భారతదేశం వైపు చూస్తున్నాయని, భారత్ అభివృద్ధిని చూసి ఓర్వలేకే ఇలాంటి దాడులకు పాల్పడ్డారన్నారు. బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో మరణించిన బాధిత కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున ఆర్థికసాయం ప్రకటించారన్నారు. ఇటువంటి దాడుల పట్ల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని కోరారు. భారతదేశం మొదటి నుంచి ఉగ్రవాదానికి వ్యతిరేకమని గద్దె క్రాంతికుమార్ తెలిపారు. దేశ ప్రజలంతా కూడా దేశం ఫస్ట్ తరువాత మనం అనే విధంగా ముందుకు సాగాలన్నారు.

జనసేన నాయకులు అమ్మిశెట్టి వాసు మాట్లాడుతూ పాకిస్తాన్ దాడులు సిగ్గుచేటు అన్నారు. భారతదేశం సనాతన ధర్మాన్ని పాటిస్తూ అన్ని మతాల వారిని సమానంగా చూస్తుందన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదులు భార్య కళ్ళముందే భర్తను ఊచకోత కోయడం ప్రతి భారతీయుడు రగిలిపోతున్నాడు అన్నారు. ఈ కార్యక్రమంలో జాస్తి సాంబశివరావు, చెన్నుపాటి గాంధీ, పొట్లూరి సాయిబాబు, నర్రా కిషోర్, షేక్ ఆశ, అడపా నాగేంద్ర, వీరంకి డాంగే కుమారి, కిలారు శ్రావణ్, నందిపాటి దేవానంద్, దాసరి గాబ్రియేల్, కొలసాని నాగమణి, మాదాల చిన్నతల్లి, వేముల దుర్గారావు, పడాల గంగాధర్, మోటేపల్లి చిన్న, శాయన బుజ్జి, షేక్ సిరాజ్, కొక్కెర తిరుపతయ్య, షేక్ షరీఫ్, చలసాని రమణ, పోలిపల్లి ముని తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల చర్యలకు వల్లభనేని బాలశౌరి, బండి రామకృష్ణ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ







**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ మచిలీపట్నం కార్యాలయంలో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ ఆధ్వర్యంలో జనసేన పార్టీ మచిలీపట్నం కార్యాలయంలో నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం కొవ్వొత్తుల ర్యాలీ ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు బాలశౌరి మాట్లాడుతూ ఉగ్రవాదుల చర్యలు భారత్ ను భయపెట్టలేవని రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు మూడు రోజులు సంతాపదినాలు చేపట్టామని ఉగ్రవాదుల కాల్పుల్లో మృతి చెందిన కుటుంబాలకు రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పరామర్శతోపాటు అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారని తెలిపారు.

జనసేన పార్టీ తరపున పార్లమెంట్లో ఉగ్రవాదుల మారణకాండ విషయాన్ని ప్రస్తావిస్తానని పార్లమెంట్ సభ్యులు బాలశౌరి తెలిపారు. కార్యాలయంలో నిరసన అనంతరం కొవ్వొత్తుల ర్యాలీతో అంబేద్కర్ సర్కిల్ వద్ద మృతులకు నివాళులర్పించి మృతుల కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నాన్-స్పౌజ్ టీచర్లకు ప్రత్యేక పాయింట్లు కల్పించాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నాన్-స్పౌజ్ ఉపాధ్యాయులకు జరుగుతున్న అన్యాయాన్ని సవరించి ప్రత్యేక పాయింట్లు కల్పించాలని ఎన్.ఎస్.టీ.ఎఫ్ నాయకులు విన్నవించారు. ఈ మేరకు గురువారం సాయంత్రం అవనిగడ్డలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కు నాన్-స్పౌజ్ టీచర్స్ ఫెడరేషన్ నేతలు వినతిపత్రం సమర్పించారు. ప్రస్తుతం బదిలీల్లో భార్యభర్తలిద్దరూ ఉద్యోగులైతే ఐదు అదనపు పాయింట్లు కేటాయిస్తున్నారని తెలిపారు. అలాగే ప్రిఫరెన్షియల్ క్యాటగిరిలో ఉన్నవారికి కూడా ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. కానీ భార్య లేదా భర్తలో ఒక్కడే ఉద్యోగి అయిన నాన్ స్పౌజ్ టీచర్స్ మాత్రం ఎలాంటి ప్రత్యేక ప్రయోజనాలు లేకుండా దూర ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తూ తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము కూడా డీఎస్సీ నియామక విధానం ద్వారా ఉద్యోగంలో చేరినప్పటికీ బదిలీల్లో వివక్షను ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఏ విధమైన ప్రత్యేక పాయింట్లు లేక జీవితం మొత్తం మూడు నాలుగు కేటగిరిలలో పనిచేస్తూ కుటుంబాలకు దూరంగా ఉంటూ శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా తీవ్ర ఆవేదనకు గురి అవుతున్నట్లు తెలిపారు. తమపై కొనసాగుతున్న ఈ వివక్ష రూపుమాపేందుకు తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ను కోరారు. కార్యక్రమంలో యూనియన్ వ్యవస్థాపకురాలు ఎన్.సుధారాణి, సంఘం నాయకులు ఏ.ఎస్.ఎస్.ఎస్.వి కుమార్, ఎం.శ్యాంప్రసాద్ కే.సుధారాణి, బి.వి నారాయణ, నాన్ స్పౌజ్ కేటగిరి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే తాతయ్య



జగ్గయ్యపేట మేజర్ న్యూస్ : స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో డాక్టర్ బి.ఎస్. రావు మెమోరియల్ స్పోర్ట్స్ 2024 – 25 జోనల్ మీట్‌లో గెలుపొందిన విద్యార్థులకు నాసా ప్రాజెక్ట్ స్టేట్ లెవెల్– 1 అవార్డు వచ్చిన విద్యార్థులకు ఐ.ఎన్.టి.ఎస్.ఓ లెవెల్ –2 బహుమతులు పొందిన విద్యార్థులకు, సెలబ్రేషన్ ఫైనల్‌లో బహుమతులు పొందిన విద్యార్థులకు శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య చేతుల మీదుగా బహుమతులు ప్రధానం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ విద్యార్థులను అభినందిస్తూ చదువులో ముందు వరుసలో నిలిచేలా కృషి చేస్తున్న శ్రీ చైతన్య విద్యా సంస్థల యాజమాన్యం, అదే వరుసలో విద్యార్థులను క్రీడల్లోనూ అగ్రస్థానంలో నిలుపుతూ శ్రీ చైతన్య విద్యా సంస్థకు కీర్తి ప్రతిష్టలు నలుదిక్కుల వ్యాప్తి చెందేలా పేరు ప్రఖ్యాతలు తీసుకురావడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ, వినోద్, కృష్ణ, డిఎంకె లక్ష్మి, పిఈటి శ్రీనివాసరావు, జోనల్ ప్రైమరీ ఇన్చార్జి ఝాన్సీ, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి విజయనిర్మల, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.




## ఉత్తమ డీపీవోగా జే.అరుణ

మచిలీపట్నం మేజర్ న్యూస్ : స్వర్ణాంధ్ర కల సాకారం చేసే దిశగా అడుగు వేస్తున్న ప్రభుత్వ ఆ కాంక్షలకు అనుగుణంగా పని చేసినందుకు గాను జిల్లా పంచాయతీ అధికారి డా. జె.అరుణ ఉత్తమ డి పి వో గా అవార్డు అందుకున్నారు. చెత్త నుంచి సంపద కేంద్రాల నిర్వహణ, ఇంటింటికి చెత్త సేకరణ అంశాల్లో కృష్ణా జిల్లా సమర్ధవంతంగా పని చేస్తున్నందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం డి పి వో అరుణను ఉత్తమ డిపివోగా ఎంపిక చేసింది. గురువారం పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పుర స్కరించుకుని విజయవాడలో నిర్వహించిన వేదు కల్లో డి పి వో అరుణ ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా డి పి వో ని పలువురు పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగులు అభినందించారు.

# ఎండలకు విలవిలలాడుతున్న ప్రజలు

### నిర్మానుష్యంగా రహదారులు



అవనిగడ్డ, మేజర్ న్యూస్ : దివిసీమలో వేసవి తీవ్రత రోజు రోజుకి పెరుగుతుం ది. ఉదయం 9 గంటలకే ఎండ తీవ్రత పెరిగిపోతుంటుంది ప్రజలు బయటకు రావాలంటే భయపడిపోతూ ఇళ్ళకే పరిమితం అవుతున్నారు. ఏప్రియల్ నెల రెండవ వారం నుండి ఎండలు పొగలు కక్కుతున్నాయి. దీనితో రహదారులు అన్నీ నిర్మానుషంగా మారుతున్నాయి. ఈ పరిస్థితి ఒక్క దివిసీమ ఏ కాకుండా తెలు గు రాష్ట్రాలు ఆంధ్ర తెలంగాణ లలో పగటి ఉష్ణోగ్రతలు పెరిగిపోవడంతో వడగాల్పుల తో ప్రజలు విలవిల్లాడుతున్నారు సూర్యుడు వేడిక సెగలు చిమ్ముతున్నాయి అసాధారణ దిశలో పెరిగిపోయిన ఉష్ణోగ్రతలతో దివిసీమ వ్యాప్తంగా ఉడుకెత్తిపోతుంది. గత ఐదు రోజులుగా పగటి ఉష్ణోగ్రతలలో భారీ మార్పులు చోటు చేసుకుం టూ వస్తున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని ఇప్పటికే వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఎండల తీవ్రత పెరుగుతున్న కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులతో పాటు వైద్యులు కూడా వడదెబ్బ నుండి రక్షణ పొందినందుకు పలు సూచనలు చేస్తున్నారు.

### అక్రమంగా అరెస్టు చేసిన వైసీపీ కార్యకర్తలలో

# మరో ఇద్దరు బెయిల్‌పై విడుదల

### వైఎస్ఆర్ సీపీ ఇన్‌ఛార్జ్ తన్నీరు



పెనుగంచిప్రోలు ఏప్రిల్ 24 మేజర్ న్యూస్ : మచిలీపట్నంలో సబ్ జైలులో గత నెల పెనుగంచిప్రోలు అమ్మవారి జాతరలో జరిగిన గొడవలో అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేసిన వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువకులను మచిలీపట్నం సబ్ జైల్ నుంచి బెయిల్ పై మరో ఇద్దరు కార్యకర్తల్ని విడుదల చేసిన సందర్భంగా నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్–ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పరామర్శిం చడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతమ్మ అమ్మవారి తిరునాళ్లలో ఘర్షణ నేపథ్యంలో 16మంది వైఎస్సార్ సీపీ సాను భూతిపరులపై పోలీసులు నమోదు చేసిన అక్రమకేసులో 16 మందికి 12 మందిని రిలీజ్ అయ్యారు మరో ఇద్దరికి బుధవారం రోజు బెయిల్ మంజూరైంది. బెయిల్ పై విడుదలైన యర్రంశెట్టి నాగబాబు, కుంచాల సాయి సుధీర్, పెనుగంచిప్రోలులో వారి స్వగృహానికి వెళ్లి కలిసినారు. అనంతరం పెనుగంచిప్రోలు గ్రామంలో వైసిపి కార్యకర్త తూము సతీష్ వాళ్ళ సతీమణికి ఆడబిడ్డ జన్మించిన సందర్భంగా వారి నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపీపీల సంఘాల అధ్యక్షులు మార్కపూడి గాంధీ, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా వైకుంఠరావు, జెడ్పీటీసీ సభ్యురాలు పూట్ల నాగమణి–నాగేశ్వరరావు, న్యాయవాది శివరాత్రి పుష్పి రాజ్, నియోజకవర్గ వాణిజ్య విభాగ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు దేరంగుల శ్రీనివాసరావు, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు కాకాని హరి, గుడిమెట్ల శంకర్, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థాన మాజీ డైరెక్టర్ నంబూరి రవి, గొట్టిపాళ్ళ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంచార్జీ మంత్రికి స్వాగతం పలికిన డీఆర్‌ఓ, ఆర్‌డీఓ



మచిలీపట్నం మేజర్ న్యూస్ : డిఆర్ సి జిల్లా సమీక్ష కమిటీ సమావేశానికి మచిలీపట్నం వచ్చిన జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర కార్మిక, కర్మాగారాలు బాయిలర్లు బీమా వైద్య సేవల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌ని స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో జిల్లా రెవెన్యూ అధికారి కే.చంద్రశేఖర రావు, బందర్ ఆర్డిఓ కే. స్వాతి మర్యాద పూర్వకంగా కలిశారు.



## మార్కులు, ర్యాంకులు మాత్రమే జీవితం కాదు

### కంచికచర్ల ఎస్ఐ బి రాజు




కంచికచర్ల ఏప్రిల్ 24 మేజర్ న్యూస్ : విద్యా ర్థులకు మార్కులు ర్యాంకులు మాత్రమే జీవి తం కాదని కంచికచర్ల ఎస్ఐ బి రాజు స్పష్టం చేశారు. తక్కువ మార్కులు వచ్చాయని తల్లిదం డ్రులు పిల్లలపై ఆగ్రహం వ్యక్తం చేయరాదని హితవు పలికారు. పదవ తరగతి పరీక్ష ఫలి తాలు వెలువడిన తరుణంలో ఎస్సై తల్లిదం డ్రులకు ఈ విజ్ఞప్తి చేశారు. పరీక్షా ఫలితాల్లో పిల్లలకు మార్కులు, ర్యాంకులు ప్రధానం కాదని వచ్చిన వాటితో తృప్తి చెందాలని కోరారు. ఇటువంటి సమయంలో పిల్లలకు స్నేహితులుగా మార్గ దర్శకులుగా ఉండాల్సింది తల్లిదండ్రులేనని, పసి హృదయాలలో ధైర్యం నింపాల్సిన బాధ్యత వారిదేనని ఎస్ఐ పేర్కొన్నారు. ఫలితాల విషయంలో విద్యార్థులు ఎవరు మనస్థాపానికి గురి కావద్దని అన్నారు.

## స్టేట్ 3వ ర్యాంకు సాధించిన కొండపల్లి దివ్య

### అభినందించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



జగ్గయ్యపేట మేజర్ న్యూస్ : ఇటీవల విడు దలైన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలి తాలలో పెనుగంచిప్రో లు గ్రామానికి చెందిన కొండపల్లి దివ్య తండ్రి రామారావు నందిగామ తేజ డి.వి.ఆర్ కళాశా లలో ఇంటర్ మొదటి సంవత్సరం (బైపీసీ) చదివి 434/440 మార్కులు సాధించి టౌన్ ఫస్ట్, స్టేట్ 3వ ర్యాంక్ సాధించిన సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో గురువారం శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నివా సంలో వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాతయ్య దివ్యను శాలువాతో సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో కళా శాల చైర్మన్ ఆళ్ళ రాంబాబు, ప్రిన్సిపల్ ఎస్.కె ఆదామ్ వలి, స్టాఫ్ శ్రీని వాసరావు, నవాజ్, చరణ్,వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## జి.కొండూరులో టాపర్ పామర్తి వెంకట చైతన్య

### అత్యుత్తమ ఫలితాలు సాధించిన వివేకానంద



జి.కొండూరు మేజర్ న్యూస్ : 2024–25 విద్యా సం.లో టెన్త్ ఫలి తాల్లో జి.కొండూరు లోని వివేకానంద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యా ర్థులు అత్యుత్తమ ప్రతిభ కనబ రిచారు. జి.కొండూరుకు చెం దిన పామర్తి శివబాబు, అంజ ని దంపతుల కుమారుడు పా మర్తి వెంకట చైతన్య 600 మార్కులకు గానూ 587 సాధించి మండలం లోనే మొదటి స్థానంలో నిలిచాడు. వివేకానంద నుండి మొత్తం 49 మంది విద్యార్థులు హాజరవ్వగా 25 మందికి పైగా విద్యార్థిని, విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థిని, విద్యార్థులను, బోధించిన ఉపాధ్యాయులను డైరక్టర్ ఎం.శ్రీనివాస్, ఎం.ఈశ్వరరావులు ప్రత్యేకంగా అభినందించారు.

## పామర్రు మండలంలో 82 శాతం ఉత్తీర్ణత

పామర్రు ఏప్రిల్ 25 మేజర్ న్యూస్ : పదవ తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితా లలో పామర్రు మండలంలో 82 శాతం ఉత్తీర్ణతను సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి పద్మవాణి తెలిపారు. మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు మొత్తం 15 ఉండగా, ఈ పాఠశాలల నుండి పరీక్షలకు 684 మంది విద్యార్థులు హాజరుకాగా 560 మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. 9 ప్రభుత్వ పాఠశాలల నుండి 423 మంది పరీక్షలకు హాజరుకా గా 319 మంది ఉత్తీర్ణులు కావడంతో 75% ఉత్తీర్ణత నమోదయిందన్నారు. అలాగే ఆరు ప్రైవేటు పాఠశాలల నుండి 261 మంది విద్యార్థులు పరీక్షలకు హాజ రుకాగా 241 మంది ఉత్తీర్ణులు కావడంతో 92 శాతం ఉత్తీర్ణత నమోదయిం దన్నారు. మండలంలోని పసుమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూరు శాతం ఉత్తీర్ణతను సాధించినట్లు తెలిపారు. ఈ పాఠశాల నుండి 14 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 14 మంది ఉత్తీర్ణులయ్యారు. మండ లంలోని జమీగొల్వేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కొరివి ఊర్వ 578 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచిందని, నిమ్మకూరు ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థిని దిద్ద యశస్వి గాయత్రి 577 మార్కులతో ద్వితీయ స్థానం, పామర్రులోని శ్రీ కంచర్ల రామారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కె.హర్షిణి 562 మార్కులతో మండల స్థాయిలో తృతీయ స్థానం పొందినట్లు ఆమె తెలిపారు. కాగా అధిక శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను, అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా ఎంఈఓ పద్మవాణి అభినందించారు.



## మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**కంచికచర్ల ఏప్రిల్ 24 మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో అతితక్కువ వేతనాలతో నెలకు 3000లకు పనిచేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులు ఐఎఫ్టియు ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి కోరుతూ బుధవారం కంచికచర్ల ఎం ఈ ఓ కు వినతిపత్రం అందజేశారు. మండలంలో 48 ఏజెన్సీ లుగా పనిచేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు జిల్లా పరిషత్ స్కూల్లో పనిచేస్తున్న వారికి ఐదు నెలలుగా బిల్లులు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ప్రతి నెల 5వతారికు కల్లా జీతాలు బిల్లులు ఎకౌంటులో వేయాలని,వేసవి సెలవుల్లో కుడా పూర్తి జీతం ఇవ్వాలని,రాష్ట్ర ప్రభుత్వం ఆశాలకుఇస్తున్న రిటైర్మెంట్ బెనిఫిట్ గౌరవ వేతనం మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు కూడా ఇవ్వాలని, రాజకీయ కక్షల నేపథ్యంలో తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని,గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎంఈఓకి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో కంచికచర్ల మండల మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం ఐఎఫ్టియు మండల అధ్యక్ష కార్యదర్శులు ఝాన్సీ రాణి,ప్రభా రాణి,వనజాక్షి, షేక్ రాంతూన్, వి రమాదేవి,జి విజయమ్మ, కుమారి, ఐ ఎఫ్ టి యు కంచికచర్ల మండల ప్రధాన కార్యదర్శి జి హరికృష్ణ, భవన నిర్మాణ కార్మికుల సంఘం మండల అధ్యక్షులు లక్కిశెట్టి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహణ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం పరిధిలోని కానూరు గ్రామ సచివాలయంలో పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా కృష్ణా జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గ్రోపు సత్యనారాయణ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం జరిగింది. గ్రామ సభలో సత్యనారా యణ మాట్లాడుతూ 1992లో భారత రాజ్యాంగం73వ చట్ట సవరణ జరిగిందని, ఈ సవరణ ద్వారా గ్రామ, జిల్లా స్థాయిలలో గ్రామ పంచాయతీల ద్వారా పంచాయితీ రాజ్ వ్యవస్థ ఏర్పడిందని. ఆ సవరణ 1993, ఏప్రిల్ 24 నుండి అమలులోకి వచ్చిందని,భారతదేశ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ 2010, ఏప్రిల్ 24న తొలిసారిగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని ప్రారంభించారన్నారు. అలాగే సదరు గ్రామ సభలో సముద్ర మత్స్య వేట నిషేధ భృతి సంబంధించి కానూరు పంచాయితీలో 434 మందికి వచ్చే 26వ తేదీన మనిషికి 20 వెల రూపాయిలు వారి అకౌంట్‌లో జమ అవుతా యని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జి దివి మహేష్, పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వర రావు, బొలిశెట్టి నాని, గోపు వెంకటరమణ, చెక్క ఏడుకొండలు,జొన్నల వెంకటేశ్వర రావు, గణపబత్తుల సత్యనారాయణ, బుక్ కీపర్లు, ఎ ఎన్ యం శ్రీదేవి,ఆశ వర్కర్స్, అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం



**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ఘంటసాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి డి సుబ్బారావు ఆధ్వర్యంలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు వేమూరి రజిని కుమారి అధ్యక్షతన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రజిని కుమారి మాట్లాడుతూ పల్లెలే పట్టణాలకు పట్టుకొమ్మలని, ప్రతి ఒక్కరూ ఆ దిశగా పయనిస్తే గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాధ్యమవుతుందన్నారు మండలంలోని ఎంపీటీసీలకు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతిపిత గాంధీ మహాత్ముని చిత్రపటాలకు పూలదండలు వేసి ఘన నివాళులర్పించారు. పరిపాలన అధికారి శ్రీనివాస్ చంద్ఈ, ఒ పి ఆర్ డి కే. వెంకటేశ్వరరావు, మండల పరిషత్ సిబ్బంది ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డీఆర్సీలో మీటింగ్‌లో మీడియాకు స్వేచ్ఛ..!




**గత ప్రభుత్వంలో డీఆర్సీకి మీడియాను అనుమతి ఇవ్వని వైనం**

**కూటమి ప్రభుత్వంలోనైనా మీడియాకు అనుమతి ఇవ్వాలని కోరిన కొందరు మీడియా మిత్రులు**

**మీడియా మిత్రుల అభ్యర్థనపై సానుకూలంగా స్పందించిన మంత్రులు కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లా సమీక్షా మండలి సమావేశం అత్యంత పారదర్శకంగా నిర్వహించాలన్న ఉద్దేశంతో జిల్లాకు చెందిన మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్ మీడియాను అనుమతించారు. గత వైసీపీ ప్రభుత్వంలో డీఆర్సీ సమావేశాలకు మీడియాను అనుమతించని పరిస్థితులు ఉన్నాయి. మీడియా గొంతు నొక్కి డీఆర్సీలో జరిగిన చర్చ ప్రజలకు తెలియకుండా గత ప్రభుత్వం వ్యవహరించింది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గురువారం జడ్పీ సమావేశ మందిరంలో రెండవ జిల్లా సమీక్షా మండలి సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి హాజరైన కొంతమంది మీడియా మిత్రులు గత ప్రభుత్వం అవలంభించిన సంస్కృతిని మంత్రి కొల్లు రవీంద్ర దృష్టికి తీసుకువెళ్లారు. మీడియాకు అనుమతి ఇవ్వడంపై కలెక్టర్‌తో చర్చించిన మంత్రి కొల్లు రవీంద్ర సమావేశంలో ఉండి మీడియా కవరేజ్ చేసుకునేలా మంత్రి మీడియాకు అవకాశం కల్పించారు.

దీంతో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సభ్యుల మధ్య జరిగిన చర్చను మీడియా స్వేచ్ఛగా కవరేజీ చేసి దాన్ని ప్రజలకు తెలియజేసేందుకు అస్కారం ఏర్పడింది. మీడియాకు అనుమతి ఇవ్వడంపై మీడియా మిత్రులు మంత్రి కొల్లు రవీంద్ర, ఇన్ ఛార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీకి కృతజ్ఞతలు తెలిపారు.

## నీటిపారుదల శాఖలో సమస్యలు సత్వరం పరిష్కరించండి

### ఎమ్మెల్యే కుమార్ రాజా



**పామర్రు ఏప్రిల్ 24 మేజర్ న్యూస్ :** నీటిపారుల శాఖలో ఉన్న సమస్యలను పూర్తిగా పరిష్కరించేలా చూడాలని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా సూచించారు. మచిలీపట్నంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం జరిగిన జిల్లా సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, గనులు, భూగర్భ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ దృష్టికి పామర్రు నియోజకవర్గంలోని పలు సమస్యలను తీసుకువెళ్లారు. ప్రధానంగా ఇరిగేషన్, డ్రైనేజీ శాఖలో ఉన్న సమస్యలపై ఆయన మాట్లాడారు. కొలచోట్ల రెగ్యులేటర్ల మరమ్మతులు, కాలువల మరమ్మతులు, షట్టర్ల మరమ్మతులు చేపట్టాల్సి ఉందని వాటిని ఈ వేసవికాలంలో చేపట్టి రానున్న ఖరీఫ్ సీజన్ నాటికి పూర్తి చేయడం ద్వారా సకాలంలో రైతులకు నీరు అందేలా చూడాలని కోరారు. అలాగే అధికారులు ఎప్పటికప్పుడు ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ జరుగుతున్న పనుల వివరాలను తమ దృష్టికి తీసుకురావడం ద్వారా తమ సూచనలు, సలహాలు కూడా తీసుకోవడం ద్వారా త్వరితగతిన పనులను పూర్తి చేసే అవకాశం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో జిల్లాలోని శాసనసభ్యులు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీరాజ్ ప్రతిష్టను యినుమడింపచేద్దాం

### గుడ్లవల్లేరులో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మీటింగ్ హాలులో జరిగిన జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవంకు అధ్యక్షత వహించిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి.విజయసారథి సందేశం యిస్తూ పంచాయతీరాజ్ దినోత్సవం గ్రామీణ అభివృద్ధి, ప్రజల పాలనలో భాగస్వామ్యం, స్థానిక పరిపాలనలో పంచాయతీ రాజ్ సంస్థల కీలకపాత్రను గుర్తు చేస్తుందన్నారు. అలాగే ప్రజలకు స్వశక్తిని కలిగించడం, స్థానిక సమస్యలకు స్థానిక పరిష్కారాలు చూపించడం వంటి లక్ష్యాలతో పంచాయతీ రాజ్ వ్యవస్థీకృతమైందన్నారు. భారత రాజ్యాంగం 40వ అధికరణతో ఏర్పడిన మూడంచెల పంచాయతీ రాజ్‌లో జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామ పంచాయతీ వ్యవస్థల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ప్రాధాన్యత పెరిగి, అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం అయ్యాయని ప్రజల సంక్షేమం, అభివృద్ధి కొరకు పారదర్శక సేవలు అందిస్తూ పంచాయతీ రాజ్ వ్యవస్థ ప్రతిష్టను యినుమడింప చేద్దామని పంచాయతీ రాజ్ ఉద్యోగుల కు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఓ ఇమ్రాన్, పంచాయతీ రాజ్ ఏఇ నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునర్దించాలని కోరుతూ జిల్లా ఇన్చార్జి మంత్రికి వినతి



కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, సీఐటీయు,

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** భవన నిర్మాణ కార్మికులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి. గోపాలరావు రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. గురువారం భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లావ్యాప్తంగా కృష్ణా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి కలెక్టర్ వినతిపత్రం అందించడం జరిగింది. అదేవిధంగా కృష్ణాజిల్లా రివ్యూ సమావేశం సందర్భంగా జడ్పీ హాల్లో జిల్లా ఇన్చార్జి మంత్రి, కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, రాష్ట్ర భూగర్భ, గనుల, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రకు కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.గోపాలరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం భవనిర్మాణ కార్మికు అన్యాయం చేసిందని, 12 14 మేమో తీసుకొచ్చి కార్మికులకు సంక్షేమ పథకాల అమలు చేయకుండా ఆపివేసిందని,గత ప్రభుత్వం ఇచ్చిన 12 14 జీవోని నిలుపుదల చేసి, కార్మికుల సంక్షేమ బోర్డుని పునరుద్ధించి, కార్మికులకు పెండింగ్‌లో ఉన్న క్లైములకు నిధులు విడుదల చేసి భవనిర్మాణ కార్మికుల ఆదుకోవాలని ఆయన మంత్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజనాల సురేష్, ఉపాధ్యక్షులు ముత్యాల రామకృష్ణ, జిల్లా నాయకులు రేపాని కొండ,బీ శ్రీనివాస్ రెడ్డి,బి రవి, జిల్లా కోశాధికారి వేము పెదబాబు, సిఐటియు కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరావు, అధ్యక్షులు కల్లం వెంకటేశ్వరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై నరసింహారావు, కోశాధికారి బూర. సుబ్రహ్మణ్యం, బేతా శీను, సిఐటియు మచిలీపట్నం మండల కార్యదర్శి సిహెచ్.జయ రావు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా అధికారులు మచిలీపట్నంలో నివాసం ఉండాలి

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మంత్రి కొల్లు రవీంద్ర ప్రభుత్వ జిల్లా అధికారులకు అల్టిమేటం జిల్లా సమీక్ష మండలి సమావేశంలో జిల్లా అధికారులకు గనులు, భూగర్భ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అల్టిమేటం జారీ చేశారు. జిల్లా అధికారులు కృష్ణా జిల్లా ముఖ్య కేంద్రమైన మచిలీపట్నంలో నివాసం ఉండాల్సిందే అని తేల్చి చెప్పారు. కలెక్టర్ ఉత్తర్వులను బేకాతర చేస్తూ కృష్ణాజిల్లాలో అందుబాటులో ఉండని అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

# కృష్ణాజిల్లా అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలవటంలో ప్రతి ఒక్కరి పాత్ర ఉంది





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలవటంలో ప్రతి ఒక్కరి పాత్ర ఉందని రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్స్, బీమా వైద్యసేవలు శాఖామంత్రి, కృష్ణ జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. జిల్లాలో వివిధ శాఖల అభివృద్ధి కార్యక్రమాలపై ఇన్చార్జి మంత్రి గురువారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మాత్యులు కొల్లు రవీంద్ర, రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు, రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి, శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, వర్ల కుమార్ రాజా, కాగిత కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో ఇన్చార్జి మంత్రి వ్యవసాయం, ఉద్యాన శాఖ, మత్స్యశాఖ, జల వనరుల శాఖ, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ తదితర అంశాలపై సమీక్షించారు.ముందుగా పెహల్గాం ఉగ్ర దాడిలో మృతి చెందిన వారికి సంతాప సూచికంగా రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ అధికారం చేపట్టిన 11 నెలల్లోనే కృష్ణాజిల్లా అన్ని రంగాల్లో, అన్ని శాఖల్లో ముందంజలో ఉందన్నారు. ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రంలోనే కృష్ణాజిల్లా మొదటి స్థానంలో నిలవడం అభినందనీయం అన్నారు. అలాగే పదవ తరగతి ఫలితాల్లో గత ఏడాది కంటే మెరుగైన ఫలితాలు సాధించడం హర్షనీయమన్నారు. వేసవిలో గ్రామాల్లో, పట్టణాల్లో తాగునీటి సమస్య రాకుండా గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. పంటల బీమా పథకంపై రైతులు అవగాహన పెంచుకోవాలని కోరారు. అధికారులు, సిబ్బంది రైతులకు పంటల బీమా పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. వాతావరణం అనుకూలించకపోతే రైతుకు మిగిలేది పంట బీమా మాత్రమేనని వివరించారు. పశు బీమా క్లైములు 95 శాతం పరిష్కరించటంపై హర్షం వ్యక్తం చేశారు. చెరువుల్లోని సిల్ట్ డ్రెయిన్లలోకి వదులుతున్నారని దీంతో పలు సమస్యలు వస్తున్నాయన్నారు. చెరువుల యాజమాన్యాల అసోసియేషన్ సభ్యులతో మాట్లాడి మరోసారి ఇటువంటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మత్స్యశాఖ అధికారులు స్థానిక శాసనసభ్యులకు తెలియపరచకుండా గ్రామ సభలు నిర్వహించటం మంచి పద్ధతి కాదని, ప్రోటోకాల్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. అభివృద్ధిలో నెంబర్ వన్ గా కృష్ణ జిల్లా నిలవటంపై మరోసారి అభినందనలు తెలిపారు. రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పేదరికం లేని సమాజం కోసం పీ4 విధానం ద్వారా బంగారు కుటుంబాలను గుర్తించటం ఇప్పటికే పూర్తి చేశామన్నారు. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో అందించే ఆర్థిక భరోసా ఈనెల 26న ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా విడుదల చేయటం జరుగుతుందన్నారు. కృష్ణా జిల్లాలో 2000 మందికి పైగా ఈ ఆర్థిక సాయాన్ని అందుకోనున్నారని తెలిపారు. ఫిషింగ్ హార్బర్ ను జూన్ 15 నాటికి పూర్తి చేసి కార్యకలాపాలు ప్రారంభించేలా ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేయాలని ఆదేశించారు. మచిలీపట్నం పోర్టు ను 2026 డిసెంబర్ నాటికి పూర్తి చేసే విధంగా శరవేగంగా పనులు జరుగుతున్నాయి. పాఠశాలలో పున ప్రారంభమయ్యే నాటికి తల్లికి వందనం అమలు చేయడం జరుగుతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటికి సమాన ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు నడిపిస్తున్నారన్నారు. ఈ వేసవి కాలం సమయంలోనే ఇరిగేషన్ పనులన్నీ పూర్తి చేయాలని ఆ శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించే ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని అన్నారు. ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ గన్నవరం నుంచి హనుమాన్ జంక్షన్ వరకు రోడ్ల ఇరువైపులా పచ్చదనం పెంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాకు పలు రకాల పరిశ్రమలు రానున్నాయని, అవి నెలకొల్పుటకు అధికారులు తమ వంతు సహకారం అందించాలన్నారు. బుడమేరు నది మరోసారి పొంగి ప్రమాదం సంభవించకుండా గట్లను పటిష్ట పరచే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కోరారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సమీక్ష సమావేశంలో అధికారులకు పలు సూచనలు చేశారు. రక్షిత మంచినీటి పథకాల ఫిల్టర్ బెడ్లను శుభ్రం చేసి ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందించాలని సూచించారు. ధాన్యం సేకరించే సమయంలో ఇబ్బందులు ఉన్నాయని పరిష్కార మార్గంగా ప్రతి మిల్లులో డ్రైయర్ ఏర్పాటు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. యంత్ర సేవలో భాగంగా డ్రైయర్‌లను రైతులకు సబ్సిడీపై అందించాలని మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ ప్రాంత రైతాంగం లాభదాయ కమైన ఆయిల్ ఫామ్ సాగుకు మొగ్గు చూపాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో ఆయిల్ ఫామ్ సాగు పై రైతులకు అవగాహన కోసం వర్క్ షాప్ లు ఏర్పాటు చేయాలని ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. ఇకపై జిల్లాలో ప్రభుత్వ పథకాలకు సంబంధించిన అవగాహన కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, సి పి ఓ గణేష్ కృష్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.







# ఎన్టీఆర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో విస్తృతంగా కార్డన్ & సెర్చ్

**ఎన్టీఆర్ జిల్లా క్రైం, మేజర్ న్యూస్ :** ఎన్.టి.ఆర్.జిల్లాలో శాంతి భద్రతలు పరిరక్షణ చర్యలలో భాగంగా, సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, సామాన్య ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురిచేసే వారిని గుర్తించే దిశగా ప్రజలకు మేమున్నాము అనే భరోసా ఇచ్చేందుకు నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు రూరల్ డి.సి.పి. కె. ఎం మహేశ్వర రాజు, మైలవరం ఏ.సి.పి. వై ప్రసాద రావు పర్యవేక్షణలో తిరువూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. గిరిబాబు వారి సర్కిల్ పరిధిలోని వారి సిబ్బందితో కలిసి తిరువూరు, తంగేళ్ళ బీడు గ్రామంలో, మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. చంద్రశేఖర్ వారి సర్కిల్ పరిధిలోని సిబ్బందితో కలిసి జి. కొండూరు, చెరువు మాధవరం గ్రామంలో ఈ రోజు తెల్లవారుజము 5 గంటల నుండి 8 గంటల వరకు ఏక కాలంలో కార్డన్ & సెర్చ్ నిర్వహించారు. ఈ తనిఖీలలో సరైన పత్రాలు లేని 23 వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. 10 మంది అనుమానితులను అదుపులోనికి తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.... నగర పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు అసాంఘిక కార్యకలాపాలు జరుగుతాయని గుర్తించబడిన పరిసర ప్రాంతాలలో అణువణువు, క్షుణ్ణంగా సోదాలు చేయడం జరుగుతుందని, గంజాయి, ఇతర మత్తు పధార్థాల విక్రయాలు, వినియోగంపై, అనుమానం ఉన్న వ్యక్తులపై ఆరా తీయడం జరిగిందని, శాంతిభద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులపై పూర్తి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, రాత్రి సమయాలలో చిన్న చిన్న సంఘటనలు పెద్ద



సంఘటనలుగా ప్రజల్లో వ్యాప్తి చెందుతుంది.

ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండటానికి ప్రతి రోజూ అన్నీ ముఖ్య ప్రదేశాలలో కార్డన్ & సెర్చ్, ఆకస్మిక తనిఖీలు, వాహన తనిఖీలు, డ్రంక్ & డ్రైవ్ కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగ్తుందని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా ఇటువంటి ఘర్షణలకు ఆస్కారం లేకుండా, అసత్య ప్రచారాలు నియంత్రించేలా పోలీసులు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇకనుంచి తరచుగా కార్డరన్ సెర్చ్ నిర్వహించడంతోపాటు అన్ని ప్రాంతాల్లో తనిఖీలు డ్రంక్ అండ్ డ్రైవ్ జరుగుతుంది. నేరాలు, ఘర్షణలు నియంత్రణకు పూర్తిస్థాయిలో అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.







## "స్టాప్, వాష్, రిఫ్రెష్ అండ్ గో" నిర్వహించిన ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్

**ఎన్టీఆర్ జిల్లా క్రైం, మేజర్ న్యూస్ :** రాత్రి సమయాలలో రోడ్డు ప్రమాదాలను నివారించాలన్న ముఖ్య ఉద్దేశంతో ఎన్.టి.ఆర్ జిల్లా నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు పోలీసు అదికారులు వారి వారి సిబ్బందితో కలిసి ది.23/24-04-2025 న రాత్రి/ తెల్లవారు జాము సమయంలో (03.00 గంటల నుండి 05. 00 గంటల వ్యవధిలో) తిరువూరు హైవే సమీపంలో, జి. కొండూరు హైవే సమీపం లలో స్టాప్, వాష్, రిఫ్రెష్ అండ్ గో కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి సమయాలలో ప్రధాన రహదారుల గుండా ప్రయాణించు వాహన డ్రైవర్లు నిద్రలేకుండా ఎక్కువ దూరాలకు ప్రయాణించడం వలన తెల్లవారు జామున అనగా 3 గంటల నుండి 5 గంటల ప్రాంతాలలో నిద్రలోకి జారుకోవడం వలన ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు ప్రమాదాల వలన ఎందరో ప్రాణాలను కోల్పోతున్నారు, ఎన్నో కుటుంబాలు ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో స్టాప్, వాష్, రిఫ్రెష్ అండ్ గో కార్యక్రమం వలన చాల వరకు రాత్రి సమయాలలో రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చు.

## ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు పటిష్ట భద్రత

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ బ్యూరో, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్ :** ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల ప్రకారం సాధారణ తనిఖీల్లో భాగంగా గొల్లపూడిలోని ఈవీఎం, వీవీప్యాట్ గోదామును గురువారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరు, అగ్నిమాపక దళ పరికరాలు తదితరాలను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్ గోదామును ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను అందించడం జరుగుతోందన్నారు. గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలన్నారు. తనిఖీ ప్రక్రియలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, వై రామయ్య( టీడీపీ), వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ చంద్రమౌళి ఉన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటిలోపం ఉండకూడదు



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటిలోపం ఉండరాదని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా వై విరో హాస్పిటల్ రోడ్, ఎమ్ జి రోడ్, ఎయిర్పోర్ట్ కారిడార్, రామవరప్పాడు రింగ్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణలో ఎటువంటిలోపం ఉండరాదని రోడ్లన్నీ పరిశుభ్రంగా ఉంచాలని, ముఖ్యంగా డివైడర్ల వద్ద పేరుకుపోయిన మట్టిని ఎప్పటికప్పుడు తొలగించాలని, నగర శివారులైన, గన్నవరం పంచాయతి సిబ్బందితో సమన్వయపరుస్తూ పారిశుధ్య నిర్వహణలో ఎటువంటిలోపం లేకుండా చూసుకోవాలి అని, అధికారులందరూ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని అన్నారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్స్ ప్రాజెక్ట్స్ పి. సత్య కుమారి, పి. సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్, సిబ్బంది పాల్గొన్నారు.

# నూటికి నూరు శాతం ఫలితం సాధించడం అభినందనీయం





## ఉపాధ్యాయులు కృషి అమోఘం అద్భుతం

### జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు బెల్లంకొండ సాంబశివరావు

**నందిగామ, మేజర్ న్యూస్ :** ఎస్ఎస్సీ 2025 పరీక్ష ఫలితాల్లో నూటికి నూరు శాతం ఫలితం సాధించిన మా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతలపాడు విద్యార్థిని విద్యార్థులు అందరికి హార్దిక శుభాకాంక్షలు తెలియ చేస్తున్న అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెల్లంకొండ సాంబశివరావు తెలిపారు. అలాగే దీని వెనుక ఎంతో కృషి చేసిన మా ఉపాధ్యాయులు కృషి అమోఘం అద్భుతం అని తెలిపారు. మొత్తం విద్యార్థులు 39 రాయగా అందులో 31 మంది ప్రథమ శ్రేణిలో..ముగ్గురు ద్వితీయ శ్రేణిలో.. 5గురు తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారన్నారు.

ఎన్టీఆర్ జిల్లాలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో వంద శాతం సాధించిన పాఠశాలలో మొత్తం మూడు అందులో... చింతల పాడు, అర్ల పాడు, కోదూరు, ఉండడం చాలా సంతోషం అని తెలిపారు. అలాగే పాఠశా లలో అత్యధికముగా మార్కులు సాధించిన దేవిని, మనోజ్ఞ లను ప్రధానో పాధ్యాయులు సాంబశివరావు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందిం చారు. అలాగే ఆరుగురు విద్యార్థులకు 500పైగా దాటాయి. దీని పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

# కళాశాల యాజమాన్యం వేధింపులు వల్లే కొడుకును కోల్పోయాం



## ఆత్మహత్య జరిగిన ప్రాంతాన్ని ఆనవాళ్ళు లేకుండా చేశారు

### మెడికల్ విద్యార్థి శీరం ప్రణీత్ తల్లిదండ్రులు

**విజయవాడ, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్ :** విశాఖపట్నంలో మెడికల్ కాలేజ్ విద్యార్థి శీరం ప్రణీత్ ఆత్మహత్య ఘటనపై విద్యార్థి తల్లిదండ్రులు సంచలన ఆరోపణలు చేశారు. ఈ విషయంపై వన్ టౌన్ బ్రాహ్మణ వీధిలోని వారి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైజాగ్ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ నాలుగవ సంవత్సరం చదువుతున్న తమ కుమారుడు శీరం దత్త ప్రణీత్ మృతి విషయంలో అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. కాలేజ్ డీన్ పి వీ సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్ వేధింపులు వల్లే ఆత్మహత్య జరిగిందన్నారు. సంఘటనా స్థలంలో ఆనవాళ్ళు లేకుండా ఆత్మ హత్య జరిగిన ప్రాంతాన్ని కళాశాల యాజమాన్యం శుభ్రం చేసిందన్నారు. కాలేజ్ డీన్ పి వీ సుధాకర్ పై గతంలో లైం గిక వేధింపుల ఆరోపణలు కూడా వచ్చాయన్నారు. కాలేజ్ యాజమాన్యానికి ప్రజా ప్రతినిధులు, పారిశ్రామికవేత్తల అండదండలు ఉండడంతో కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రముఖ పారిశ్రామిక వేత్త వత్తిడికి తలొగ్గిన పోలీసులు, డీన్,వైస్ ప్రిన్సిపల్ పై ఏ విధమైన చర్యలు తీసుకోలేదన్నారు. గత రెండేళ్లలో ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారని, వరుస ఘటనలు జరుగుతున్న పోలీసులు, ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదన్నారు. తమ కుమారుని మరణం పట్ల తగిన దర్యాప్తు చేసి కారకులైన వారిని శిక్షించాలని కోరారు. డీన్, వైస్ ప్రిన్సిపల్ యొక్క విద్యా అర్హతను కూడా రద్దుచేసి వారు ఇకపై ఏ కళాశాలలో చేరకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో విద్యార్థి కుటుంబ సభ్యులు రవి ప్రసాద్ గంగా భవాని, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### ఎన్‌హెచ్ఎంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, హెల్త్ ప్రోవైడర్స్

# సమస్యలను పరిష్కారించాలి



### ఏపీఎంసీఏ రాష్ట్ర కార్యదర్శి సందీప్ కుమార్

**విజయవాడ, ఏప్రిల్ 24, మేజర్ న్యూస్ :** నేషనల్ హెల్త్ మిషన్ కమ్యునిటి హెల్త్ ఆఫీసర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతు ఆంధ్రప్రదేశ్ మిడి లెవల్ హెల్త్ ప్రోవైడర్స్ అసోసియేషన్(ఏపీఎంసీఏ) ఆధ్వర్యంలో విజయవాడ ధర్నచౌక్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిఎంసిఎ రాష్ట్ర కార్యదర్శి సందీప్ కుమార్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ లోని ఎన్ హెచ్ ఎం కింద సిహెచ్ఓలుగా పని చేస్తున్న గత 2 సం.లుగా జీతాభాత్యాల విషయంలో ఎన్నో సమస్యలను ఎదు ర్కొంటున్నామని అన్నారు., దీనికి సమబంధించి మా న్యాయ మైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా ఆరు సంవత్సరాలు దాటిన సిహెచ్ ఓ లను క్రమబద్ధి కరించాలని, ఎన్ హెచ్ ఎంలోని ఇతర ఉద్యోగులతో సమా నంగా 23% ఇంక్రిమెంట్ ఇవ్వాలన్నారు, ప్రతి నెల శాలరీతో పాటు ఇన్సెంటివ్ ఇవ్వాలి, ప్రతి సంవత్సరం 5% ఇంక్రిమెంట్ ఇవ్వాలని కోరారు. ఆర్థికమైన, ఆర్థికేతర సమస్యలను తీర్చే విధంగా హామీ ఇవ్వాలన్నారు.క్లినిక్ అద్దె బకాయిలను వెంటనే చెల్లించి క్రమబద్ధీకరించాలన్నారు. ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించాలిఈ డిమాండ్ లను తీర్చే వరకు మేము శాంతియుతమైన నిరసనలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంసీఏ రాష్ట్ర అధ్యక్షులు నిరంజన్, బస్టేట్ కో ఆర్డినేటర్ వినోద్ కుమార్ నాయక్, రాష్ట నలుమూలలా నుండి పెద్ద ఎత్తున కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్లు,హెల్త్ ప్రోవైడర్స్ పాల్గొన్నారు.

కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లా సమస్య కొరకు చేస్తున్న ధర్నా కార్యక్రమంలో వారి సమస్యల పరిష్కారం కొరకు సంఘీభావం తెలుపుతూ ఏపీ ఎన్జీవో నాయకులు శివారెడ్డి అలాగే విద్యాసాగర్ పాల్గొని తమ సంఘం ద్వారా ప్రభుత్వ దృష్టికి సిహెచ్ఓల సమస్యలను తీసుకువెళ్లి సామరస్యంగా పరిష్కరించుటకు ప్రయత్నం చేస్తామని భరోసా ఇవ్వడం జరిగింది.





## మేడే బహిరంగ సభను జయప్రదం చేయండి

### మేడే పోస్టర్ ఆవిష్కరించిన బోండా ఉమామహేశ్వరరావు

**విజయవాడ మేజర్ న్యూస్:** టీఎన్టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కుల రఘురామరాజు ఆధ్వర్యంలో నిర్వహించబోయే మేడే వేడుకల పోస్టర్ ను బోండా ఉమామహేశ్వరరావు ఆవిష్కరించారు. విజయవాడ సింగ్ నగర్‌లో ని సెంట్రల్ నియోజవర్గం శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరావు కార్యాలయంలో మే డే పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. మే1 తేదీ సాయంత్రం 4 గంటలకు మొగల్రాజపురంలోని పిన్నమనేని పాలీక్లినిక్ రో డ్డులో గల సిద్దార్థ హోటల్ మేనేజ్ మెంట్ కాలేజీ గ్రౌండ్స్‌లో మేడే వేడుకలు నిర్వహిస్తున్నట్లు టీఎన్టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కుల రఘురామ రాజు పాత్రికేయులకు తెలియజేశారు. బోండా ఉమామహేశ్వరావు మాట్లా డుతూ తెలుగుదేశం పార్టీ కార్మిక విభాగం టీఎన్టీయూసీ కార్మికులకి బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడింది ప్రతిపక్షంలో కార్మిక పక్షపాతిగా పోరాటం చేసి ఎండీఏ గవర్నమెంట్ అధికారంలో వచ్చేందుకు నిరంతరం కృషి చేసిందని కార్మికులకు ఎప్పుడు తెలుగుదేశం పార్టీ అండగా వుంటుం దని మే డే బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోన్ 3 ఇంచార్జ్ రెం టపల్లి శ్యామ్, కోశాధికారి ఆకుల సూర్యప్రకాష్, జిల్లా అధ్యక్షుడు సుంకర విష్ణు కుమార్, సెంట్రల్ నియోజకవర్గం టి.ఎన్.టి.యు.సి అధ్యక్షుడు గరి మెళ్ళ చిన్న, టీడీపీ సీనియర్ నాయకులు దాసరి కనకరావు, అప్పలస్వామి, సుబ్రమణ్యం, సుధీర్ లతో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## పమిడిముక్కలలో పదవ తరగతి ఉత్తీర్ణతా ఫలితాలు



మీర్జా హీన జహార



శివ వీరబాబు



ఫిర్దోజ్ ఝువేరియా

**పమిడిముక్కల ఏప్రిల్ 24 మేజర్ న్యూస్:** పమిడిముక్కల మండలంలో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఎనిమిది ప్రభుత్వ పాఠశాలలు, రెండు ప్రైవేటు పాఠశాలలో ఉండగా ప్రైవేటు పాఠశాలలో నూరు శాతం విద్యా ర్థులు ఉత్తీర్ణులయ్యారు. ప్రభుత్వ పాఠశాలల్లో పమిడిముక్కల జిల్లా పరిషత్ హైస్కూల్లో 36 మందికి 30 మంది, కపిలేశ్వరపురంలో 37 మందికి 22 మంది, హనుమంతపురంలో 13 మందికి 8 మంది, తాడంకి హైస్కూల్లో 101మందికి 78 మంది, మేడూరులో 36 మందికి 24 మంది, ఐనపూ రులో 19 మందికి 13 మంది, అగినపర్రులో 16 మందికి 13 మంది, చోరగుడి హైస్కూల్లో 68 మందికి 54 మంది వంతున ఉత్తీర్ణులయ్యారు. అలాగే జీసెస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 32 మందికి 32 మంది, ఎం కే స్కూల్లో 60 మందికి 60 మంది ఉత్తీర్ణతను సాధించారు. ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి చోరగుడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని మీర్జా హీనాజహారా 566 మార్కులతో మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించగా, తాడంకి హై స్కూల్ విద్యార్థి గిన్ని శివ వీరబాబు 565 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచాడు. అలాగే ప్రైవేటు పాఠశాలకు సంబంధించి జీసస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని ఫిర్దోజ్ ఝువేరియా 579 మార్కులు సాధించింది.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999